


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 23 మే 2025 పేజీలు 8


# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పూర్తి చేయాలి

**- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి నాయక్**




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబం ధించి మిగిలి పోయిన భూ సేకరణ పనులు వేగ వంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి.రవినాయక్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా సాగునీటి పారుదల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఆర్‌డివోలు, తహసిల్దార్, సర్వే ల్యాండ్ అధికారుల తో జి. రవి నాయక్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి నాయక్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్టుల పెండింగ్ పనులు పూర్తి చేయాలన్న కృత నిశ్చయంతో ఉందని,సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ పూర్తి స్థాయిలో పనులను చేపట్టాలని, నీటి పారుదల శాఖ, రెవెన్యూ, సర్వే అధికారులు పూర్తి సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ ప్యాకేజీలలో జరుగుతున్న పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణలో సమస్యలు ఉన్న ప్రాంతాల్లో రెవెన్యూ, నీటి పారుదల అధికారులు సందర్శించి ప్రజలకు గల సందేహాలను నివృత్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో చేపట్టిన మహాత్మా గాంధీ కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మార్కండేయ, అచ్చంపేట, కర్నే తండా, డిండి ప్రాజెక్టుల కోసం అవసరమైన భూ సేకరణను జిల్లాలో ఆయా సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చివరి దశకు అవసరమైన భూ సేకరణ ను వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియను తక్షణమే వేగవంతం చేసి, ప్రతి ప్రాజెక్టు పురోగతికి ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. భూసేకరణలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే ఉన్నతాధికారులకు నివేదించాలని, అన్ని శాఖలు పరస్పరం కలసి పనిచేసి భూసేకరణ ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో నీటి పారుదల అధికారులు సిఈ విజయ్ భాస్కర్, ఎస్ఎన్‌రెడ్డి, ఈఈలు శ్రీకాంత్, మురళి, ఆర్‌డివోలు మాధవి, బన్సీలాల్, సురేష్, శ్రీనివాసులు, సర్వే అధికారి సరిత,తహ సిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



**గద్వాల మేజర్ న్యూస్:** వరిధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని, వర్షాల నుంచి ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో భద్రపరచాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గద్వాల్ మండలంలోని చెనుగొనిపల్లి, గుంటిపల్లి గ్రామంలోని ఐ.కే.పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నర్సింగ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి,తేమ శాతం,లారీ లోడింగ్, ఓపియంఎస్‌లో డేటా ఎంట్రీ తదితర అంశాలను పరిశీలించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున,ధాన్యం తడిపోయే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ధాన్యంలో తేమ శాతం 17%కు చేరగానే వెంటనే సంచుల్లో నింపి,లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించా లని, వర్షాలు వచ్చినపుడు వాహనాలు వచ్చే వరకు సంచులను టార్పాలిన్లతో కప్పి సురక్షితంగా ఉంచాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అన్ని వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని,డేటా పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రానికి అవసరమైన గన్ని సంచులు, లారీల కొరత లేకుండా చూసుకోవాలన్నారు.ధాన్యం రవాణా పనులు ఏ మాత్రం ఆలస్యం కాకుండా ఉండేందుకు అవసరమైన హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు వచ్చినా ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ఓపియంఎస్ లో డేటా ఎంట్రీ చేసి రైతులకు వెంటనే నగదు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు సజావుగా జరగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి, కేంద్రంలో అందుతున్న సౌకర్యాలు, వసతుల గురించి తెలుసుకున్నారు, రైతులు తమ అభిప్రాయాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, అడిషనల్ డి.ఆర్.డి.ఓ నర్సింహులు, మండల వ్యవసాయాధికారులు, ఏపియంలు, రైతులు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**- హమాలీల సంఖ్యను పెంచుకోవాలి**

**- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేమశాతం చూసి త్వరగా కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. గురువారం వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలంలోని వెలుగొండ, బెక్కెం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. వర్షాకాలం వచ్చేస్తున్నందున కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అదేవిధంగా గోదాముకు, రైస్ మిల్లు కు వచ్చిన వడ్ల లారీలను త్వరగా దింపుకొని పంపించే విధంగా చూడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ను ఆదేశించారు. మిల్లులు, గోదాముల్లో హమాలీల సంఖ్య పెంచాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ రెవెన్యూ బెక్కెం కొనుగోలు కేంద్రాన్ని, వీపనగండ్ల గోదామును, లక్ష్మీ వారాహి రైస్ మిల్లును సందర్శించారు. గోదాము పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తహసిల్దార్ ను సూచించారు. రైస్ మిల్లు వద్ద వడ్ల లోడుతో నిలబడి ఉన్న లారిలను చూసి త్వరగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, హమాలీల సంఖ్యను పెంచాల్సిందిగా ఆదేశించారు.

# ప్రజా ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజా ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ అర్బన్ మండలానికి చెందిన 79 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం తో పాటు రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చామని, సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి అని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ , ఐఎన్టీయుసి రాములు యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, అవేజ్, సంజీవ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, అబ్దుల్ హక్, దేవేందర్ నాయక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు హన్మంతు, చిన్న, ప్రశాంత్, తిరుమల వెంకటేష్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టర్ సిక్త పట్నాయక్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి వర్షాకాలం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్లు కల్వర్టులు వాటి పటిష్టతపై రిపోర్ట్ ఇవ్వాలన్నారు. ఎలాంటి నష్టం రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మిగతా 2లో

## బీసీలు సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం కావాలి

### - రాష్ట్ర బిజెపి కోశాధికారి శాంతి కుమార్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** బీసీ వర్గాలు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా ఎదగాలంటే అవగాహన ఎంతో అవసరం అని రాష్ట్ర బిజెపి కోశాధికారి శాంతి కుమార్ పేర్కొన్నారు. గురువారం కొత్తకోట పట్టణంలో బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ తరహా కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మన హక్కులను తెలుసుకోవడమే మన అభివృద్ధికి తొలి అడుగు," అని అన్నారు. కార్యక్రమంలో పలువురు బీసీ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఈదమ్మ దేవాలయం అమ్మవారి ఆరవ వార్షికోత్సవం

### - ఆలయ చైర్మన్ ఎడ్ల శంకర్ ముదిరాజ్, మిడ్జిల్





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలోని మిడ్జిల్ గ్రామ దేవతః ఈదమ్మ దేవాలయం అమ్మవారి ఆరవ వార్షికోత్సవం. సందర్భంగా నేడు ఉదయం ఆలయంలో మరియు బొడ్రాయి దగ్గర ప్రత్యేక పూజలుంటాయి అని గ్రామ ప్రజలు, భక్తులు , భజనపరులు, మహిళా తల్లులు, అదేవిధంగా అన్ని పార్టీల నాయకులు , యువకులు వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి యొక్క ఆశీస్సులు తీసుకోవాలని ఆలయ చైర్మన్ ఎడ్ల శంకర్ ,తిమ్మాజిపేట రామకృష్ణ ,మాలే రాఘవేందర్ గౌడ్, బరిగేల శ్రీనివాస్ ,ఆలయ కమిటి సభ్యులు గురవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీహరి గౌడ్ ను పరామర్శించిన మాజీ మంత్రి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** సబ్ స్టేషన్ లో ప్రమాదవశాత్తు ఇన్సులేటర్ తలపై పడి హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోడూరు గ్రామానికి చెందిన ఆర్టిజన్ శ్రీహరి గౌడ్ ని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఈత చెట్టు మీది నుండి పడి హైదరాబాద్ కాచిగూడ లోని సాయి కృష్ణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహబూబ్ నగర్ జిల్లా కోడూరు గ్రామానికి చెందిన గడ్డం రాములు గౌడ్ ని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

## కోటిలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన శాంతి కుమార్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట పట్టణంలో ఉన్న కనాయపల్లి స్టేజీ వద్ద ఉన్న పవిత్ర కోటిలింగేశ్వర స్వామి ఆలయాన్ని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ %–% "ఈ ఆలయ దర్శనం నాకు శివుడి కృపగా అనిపించింది. ఇక్కడి ఆధ్యాత్మికత నా ఆత్మను హత్తుకుంది. భక్తి పరవశాన్ని కలిగించే ఈ అనుభూతిని మాటల్లో చెప్పలేను," అని అన్నారు. అలాంటి పవిత్ర క్షేత్రాలు మన తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని, ఇవి భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడమే కాకుండా, మన సంస్కృతిని, సంప్రదాయాన్ని సజీవంగా ఉంచుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన వాటిని నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం పై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు,గృహ నిర్మాణ శాఖ డి. ఈ.లు, ఏ. ఈ లు,మున్సిపల్ కమిషనర్ లు,ఎం.పి.డి. ఓ .లతో ఏర్పాటు చేసిన చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ అయినవి ఎన్ని మార్క్ ఔట్, బేస్మెంట్ లెవెల్ ఉన్నాయి, నిర్మాణాలు ఏ ఏ దశలలో ఉన్నాయి సమీక్షించారు. మొదటి విడతలో 1244 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా 541 ఇండ్లకు మార్క్ అవుట్ చేయడం జరిగిందని,134 బేస్ మెంట్ లెవెల్ లో,7 రూఫ్ లెవెల్ లో నిర్మాణాలు ఉన్నట్లు గృహ నిర్మాణ శాఖ అధికారులు వివరించారు.73 మందికి బిల్లులు నిర్మాణ దశ ననుసరించి బిల్లులు అందినట్లు వెల్లడించారు. రెండవ విడత లో 7044 మంజూరు చేసినట్లు,3796 ప్రొసీడింగ్స్ జనరేట్ చేసినట్లు కలెక్టర్ కు వివరించారు.రెండవ విడత మంజూరు చేసిన ప్రొసీడింగ్స్ ప్రజా ప్రతినిధులచే పంపిణీ చేయాలని సూచించారు. మంజూరు చేసిన వాటిని మార్క్ ఔట్ చేసి పండుగ వాతావరణం లో గ్రౌండింగ్ చేసేలా మండల ప్రత్యేక అధికారులు,ఎం.పి.డి. ఓ లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేసిన లబ్ధిదారులు నిర్మాణాలు మొదలు పెట్టని వారి గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి కారణాలు అన్వేషించి లబ్ధిదారులు ఇండ్లు నిర్మాణాలు చేసుకునేలా తగు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన నిరుపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణం మంజూరు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎం.పి.డి. ఓ. ల ఆధ్వర్యంలో గృహ నిర్మాణ ఏ.ఈ.లు,పంచాయతీ కార్యదర్శి,మేస్త్రీలతో , లబ్ధిదారులతో గ్రామ స్థాయిలో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కలిగించాలని అన్నారు. మండల స్థాయిలో ఎం.పి.డి. ఓ,తహశీల్దార్, లేబర్ అధికారి,గృహ నిర్మాణ ఏ. ఈ.,లతో ధరల నియంత్రణ కమిటీ లు ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలు భాగస్వామ్యం చేసి ప్రభుత్వం మంజూరు చేసిన 5 లక్షల రూ.లతో ఇండ్లు డిజైన్ ప్రకారం నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజీవ్ వికాస పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ ను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలని. క్యాటగిరి వైజ్ గా, రిజర్వేషన్ నిష్పత్తిని అనుసరించి మే 24 వరకు మండల స్థాయి కమిటీలతో ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి జిల్లా స్థాయికి లబ్ధిదారులు జాబితాను అందించాలని ఆమె తెలిపారు. బ్యాంకు లింకేజీ ఉన్న దరఖాస్తులు, అర్హులైన జాబితాను కూడా పూర్తిచేసి జూన్ రెండు నాటికి లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు ఇందుకు గాను పూర్తిస్థాయిలో అధికారులు లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, డి.ఆర్.డి.ఓ నరసింహులు, గృహ నిర్మాణ శాఖ పి.డి. వైద్యం భాస్కర్,, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవానికి హాజరైన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** గట్టు మండలం ఎల్లందొడ్డి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారి నూతన గోపురం,బొడ్రాయి మరియు ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి నియోజకవర్గ బాసు హనుమంత నాయుడు హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామివారి ఆశీస్సులను పొందారు . అనంతరం, బాసు హనుమంత నాయుడు ను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎల్లం దొడ్డి రాజు నాయుడు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ మరియు ఎల్లం దొడ్డి గ్రామ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గంలోని రైతులు, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని అన్ని వ్యాపారాలు సంస్థలు దినదిన అభివృద్ధి చెందాలి ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా,ఎస్.రాము నాయుడు,కొళాయి భాస్కర్,బాసు గోపాల్,ఆవుల ఆంజనేయులు,బజారి,కంగారు తిమ్మప్ప,అమ్రేష్,సవారి,నల్లగట్టు రాముడు, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పక్కాగా అమలు అవ్వాలి

### - అర్హత ఉన్న ఏ ఒక్క నిరుద్యోగి మిస్ కావద్దు - సమావేశంలలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువత యువకుల ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలయ్యేలా చూడాలని వనపర్తి శాసనసభ్యులు తూడిమేగా రెడ్డి అధికారులకు సూచించారు గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి దరఖాస్తులను పరిశీలించాలని..అర్హత గల ప్రతి ఒక్కరికి యువ వికాస పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన వారికి సూచించారు ప్రతి గ్రామం నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలన్నారు అందులో కేటగిరి వైజ్ గా విభజించి విచారిస్తే సులభంగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు నిరుద్యోగ యువతీ యువకులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం 6600 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఉమాదేవి, బీసీ కార్పొరేషన్ అధికారి పాండురంగ రావు, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదారి భాగ్యరెడ్డి వర్మ జయంతి

**పాలమూరు మేజర్ న్యూస్ :** కుల వివక్షత పై గలమెత్తిన సామాజిక ఉద్యమకారుడు , దార్శనికుడు, దళిత వైతాళికుడు మాదారి భాగ్యరెడ్డి వర్మ జయంతిని మహబూబ్నగర్ జిల్లా మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బండి రమాకాంత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దు మర్ల నిరంజన్ మాట్లాడుతూ కుల వివక్షత పై సామాజిక అణచివేత పై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కంటే ముందు అనే గలమెత్తిన దర్శకునికుడని కొనియాడారు. మహాత్మా జ్యోతిబాపూలే ను ఆదర్శంగా తీసుకొని ఎన్నో ఉద్యమాలు నిర్మించారని తెలిపారు. ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్, జిల్లా కార్యదర్శి అశోక్, ఉద్యోగుల సంఘం సలహాదారులు కృష్ణ, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుగడ్డ యాదయ్య పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

విద్యుత్ శాఖకు సంబంధించి విద్యుత్ స్తంభాలు వైర్లు తదితర వాటిపైసమీక్షించుకోవాలన్నారు. డిపిఓ గ్రామపంచాయతీ పరిధిలో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిప ల్ కమిషనర్లు పాత ఇళ్ళను గుర్తించి ప్రత్యామ్నాయం చూపాలన్నారు. వ్యవసాయ శాఖ సంబంధిత పంటలపై నివేదికలు తయారు చేయా లన్నారు. ఎరువులు యూరి యా అందుబాటులో ఉంచు కోవాలన్నారు. సిపిఓ ఇరిగేష న్ వారు రిపోర్ట్ పంపాలన్నా రు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ గత సంవత్స రం మద్దూరు మరికల్లో వర్షా లు అధికంగా నమోదు కావ డం వల్ల వెంటనే స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా తగు చర్యలు తీసు కున్నామని తెలిపారు. అందరూ అప్రమత్తంగా ఉండేలా చర్యలుతీసుకుంటామన్నారు. అందరు అధికారులు అలెర్ట్‌గా ఉండాలి, అందరు అధికా రులు హెడ్ క్వార్టర్ మెయిం టైన్ చేయాలి అని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు.ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు జడ్.పి.సి.ఈ.ఓ.సి.పి.ఓ. ఇరిగేషన్ అధికారులు, పిఆర్. అధికారులు, ఆర్అండ్‌బి అధికారులు, డిఎంహెచ్వో, డిపిఓ, విద్యుత్ శాఖ, డిఏఓ మున్సిపల్ కమిషనర్, ఎ.ఓ. జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం నాటుకో ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో కల్వకుర్తి డివిజన్ పరిధిలోని క్షయ వ్యాధిగ్రస్తులకు బలవర్ధకమైన 75 న్యూట్రిషన్ కిట్ల ను పంపిణీ చేసినట్లు కల్వకుర్తి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గురువారం తెలిపారు. వ్యాధి తగ్గడానికి ప్రభుత్వం ఉచితంగా అందజేసిన మందులతో పాటు బలవర్ధకమైన పౌష్టిక సమతుల్య ఆహారం అధిక మొత్తంలో తీసుకోవాలన్నారు, పోషక విలువలు, బలవర్ధకమైన ఆహారం వారికి అత్యంత అవసరమని అన్నారు. మందుల తో పాటు ఆహారం తీసుకున్నప్పుడే వ్యాధి తీవ్రత తగ్గి సమర్థవంతంగా ఆరోగ్యంగా ఉండేందుకు శరీరం సహకరిస్తుందని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు ప్రతి ఒక్కరు ఈ మందులు తప్పక వాడాలని సూచించారు, ఈ కార్యక్రమంలో నాట్కో ఫార్మా కంపెనీ డిప్యూటీ మేనేజర్ సూర్యనారాయణ, డాక్టర్ మదన్ కుమార్, రమణారెడ్డి, టి భి సూపర్వైజర్ శరత్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, టీబీ నోడల్ పర్సన్స్, క్లస్టర్ సిహెచ్ ఓ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని లక్ష్మి గణపతి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవ వేడుకలను రెండు రోజులపాటు వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు విద్యాధర్ దీక్షిత్ మంత్రోచ్చారణాలతో గణపతి పూజ జలాదివాసం దాన్యాదివాసం శయాదివాసం యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిస్టా పన, ప్రాణప్రతిష్ట, హనుమాత్ హొమం, పూర్ణాహుతి నైవేద్యం మహా మంగళహారతి అన్నదాన కార్యక్రమంనిర్వహించారు ఈకార్యక్రమంలో జ్ఞానేశ్వర్ గౌడ్ గౌరి శంకర్ అనిల్ గైక్వాడ్ విష్ణువర్ధన్ రెడ్డి అశ్విన్ డగె బట్టి బాల్ చందర్, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## అందుబాటులో జీలుగు విత్తనాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రైతులకు జీలుగ విత్తనాలు 2025వానాకాలానికి గాను ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నవాబుపేట్ నందు నేడు అందుబాటులో ఉంటాయని,జీలుగు విత్తనాలు 30కిలోల బస్తా సబ్సిడీ 50శాతం పోను రైతు 2138 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని,30కిలోల బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని,రైతు సోదరులు పట్టా పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,తీసుకువచ్చి జీలుగ విత్తనాలు తీసుకోగలరు. 2.5ఎకరాలకు 1బస్తా (30కెజి),5ఎకరాలకు 2బస్తాలు ఇస్తామని,మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ తెలిపారు.గురువారం ఏఎంసి చైర్మన్ హరిలింగం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎఎంసి వైస్‌చైర్మన్ తులసి రామ్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామచంద్రయ్య, నాయకులు భూపాల్ రెడ్డి,ఎఎంసి డైరెక్టర్ వెంకటేష్, చిర్ప సత్యం, కొల్లి నర్సింలు, పరిమళ రఘు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాస్తారోకో



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని తరలించాలని సరైన టైంలో కొనుగోలు చేయాలని రైతులు రాస్తారోకో చేశారు కొనుగోలు కేంద్రాల వద్ద తూకం చేసి మిల్లులు కు తరలించకుండా ధాన్యాన్ని ఉంచడం వల్ల అకాల వర్షాలతో ధాన్యం తడిసి ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు దాదాపు గంటసేపు ఆర్ అండ్ బి రోడ్ పైన రాస్తారోకో నిర్వహించారు సంఘటన స్థలానికి ఎస్సై నరేష్ కుమార్ సిబ్బందితో వచ్చి విచారించి తాసిల్దార్ పాండు కు సమాచారం ఇవ్వడంతో తాసిల్దార్ రైతులు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

## కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వేగంగా తరలించండి - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోలు పై జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్,వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా పౌర సరఫరా శాఖ అధికారులు హైదర్ అలీ, రాజేందర్, డీఆర్డీవో పీడీ చిన్న ఓబులేసు, డి సి వో రఘునాథ రావు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ %""% జిల్లా లో వర్షాలు కురుస్తున్న సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రానున్న రెండు రోజుల్లో వర్షాలు పడే సూచన ఉన్నందున రైతులు తగు చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు, అధిక సంఖ్యలో లారీలను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు అవసరమైన సదుపాయాలను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడవకుండా ఉండేలా టార్పాలిన్లు, పాలిథిన్ షీట్లు వంటి రక్షణ సామగ్రిని అందుబాటులో ఉంచాలని, పొలాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలించాలని లేదా టార్పాలిన్ కవర్లతో పూర్తిగా కప్పి ఉంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు వరి ధాన్యం కొనుగోలు విషయం పై తహసిల్దార్ లతో పర్యవేక్షణ చేయించాలని అధికారులకు సూచించారు. మిల్లర్ల పూర్తి సహాయ సహకారాలు తీసుకోవాలని, లారీ ఓనర్ అసోసియేషన్ సహకారంతో అధిక సంఖ్యలో లారీలను అందుబాటులోకి తీసుకురావాలని,అధికారులను ఆదేశించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అధికారులు, రైతులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని సూచించారు, జిల్లాలో ఇప్పటికే అధిక శాతం దాన్యం కొనుగోళ్లు పూర్తి చేసినట్లు వారం రోజుల లోపు మిగతా లక్ష్యాలను పూర్తి చేయుటకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్నారన్నారు, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లా యంత్రాంగం పూర్తిగా ధాన్యం రవాణా పై ఉందని సూచించారు, రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అవసరమైన సిబ్బందిని పూర్తిగా అందుబాటులో ఉంచాలని, స్థానిక వ్యవసాయ అధికారులు, కేంద్రాల నిర్వహకులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులకు సూచించారు.

## శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్

### - ఎస్సైని సన్మానించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గువ్వని నవీన్



**లింగాల,మేజర్ న్యూస్:** సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు.గురువారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులుగా ఇటీవలే ఎన్నికైన గువ్వని నవీన్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు లింగాల ఎస్ఐ వెంకటేశ్వర్లు గౌడ్ ను పోలీస్ స్టేషన్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల మండలంలో శాంతిభద్రతలు క్షీణించకుండా ప్రణాళిక బద్ధంగా పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తున్నదని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడేదే లేదని, పోలీసులు ప్రజలకు రక్షణ కవచంలా పనిచేయడమే ప్రధాన ధ్యేయం అన్నారు.నేరాలు అదుపు చేసేందుకు యువత, స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాలు, వివిధ రాజకీయ పక్షాలు పోలీసుశాఖకు హాకరించాలని సూచించారు. సమాజంలోని సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ వాడటం చట్టరీత్యా నేరమని అన్నారు. సరదాల కోసం డ్రగ్స అలవాటు చేసుకుంటే అది భవిష్యత్తును నాశనం చేస్తుందని, డ్రగ్స్ నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు బానిస కావద్దని సూచించారు. డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనార్థాలు, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా పై గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు. యువత సన్మార్గంలో ప్రయాణిస్తూ సామాజిక సేవలో ముందంజలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గువ్వని నవీన్, ఇల్లేందుల శ్రీనివాసులు,సైదులు, మసన రవీందర్,కంచర్ల కిషోర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల మార్పిడితో అధిక దిగుబడులు : శాస్త్రవేత్తలు డాక్టర్ రాజారెడ్డి,డాక్టర్ శ్రీరామ్



**తెలకపల్లి మేజర్ న్యూస్:** రైతులు వ్యవసాయ సాగులో రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా పచ్చి రొట్టెతో నేల సారవంతంతో పాటు పంటకు మేలు అధిక దిగుబడులు సాధ్యమని పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రాజారెడ్డి, డాక్టర్ శ్రీరామ్ లు అన్నారు. గురువారం మండల పరిధిలోని లక్నారం గ్రామంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా వారు పాల్గొని మాట్లాడుతూ నేలను బట్టి పంట మార్పిడి పద్ధతి ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే పద్ధతులను రైతులకు సూచించారు. రబీ కాలంలో తక్కువ నీటిని ఎంచుకునే పంటలను వేసుకోవాలని తెలిపారు.విత్తన శుద్ధి మట్టిని ఏవిధంగా శుద్ధి చేసుకోవాలి చూపించారు. ఎరువుల గురించి భూసార పరీక్షల గురించి క్లుప్తంగా రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో అధిక ఉత్పత్తి వచ్చే పంటలను రాబట్టే విధంగా రైతులు కొనసాగాలని వారు సూచించారు. ఒకసారి వేసిన విత్తనాలు మరోసారి నాటుకుంటే పంట పండదని మంచి స్పష్టమైన మొక్కలచే వచ్చిన విత్తనాలను విత్తన శుద్ధి చేసుకుని విత్తనాలు వేసుకుంటే సరైనటువంటి పంట పండే అవకాశం ఉంటుందని సూచించారు. అనంతరం రైతు వేదిక వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్మదా, సింగిల్ విండో డైరెక్టర్లు వి రాజ మహేందర్ రెడ్డి, ఉషన్న, వ్యవసాయ విస్తరణాధికారి శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి : వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి, పద్మ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి, పద్మ తెలిపారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో చింత ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు, ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి కూలీలకు నేటికి కూడా పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించకపోవడం దారుణంగా ఉందని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తూ వారికి రావాల్సిన బడ్జెట్లో కోతలు విధించి కూలీలకు కనీస వసతులు కూడా కల్పించలేదని విమర్శించారు,15 సంవత్సరాల క్రితం కూలీలకు పని పనిముట్లు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకున్నదన్నారు. ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించని ఎడల ఈనెల 30న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ, ఉపాధ్యక్షులు డి, బాలస్వామి, సహాయ కార్యదర్శి భాస్కర్,సుభాష్ తదితరులు ఉన్నారు.

## పేటలో నేడు తిరంగా యాత్ర, అన్ని వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలి

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ తో దేశ శక్తిని ప్రపంచానికీ చాటిన త్రివిధ దళాల కు సెల్యూట్ చేస్తూ ఈ నెల 23న సాయంత్రం 4 గంటలకు తీరంగా యాత్ర నిర్వహిస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.పహల్గాం దాడిలో ఉగ్రవాదులు జరిపిన మారణ కాండకు ప్రతీకారంగా త్రివిద దళాల సైనికులు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాదులను చావుదెబ్బ తీశారని అన్నారు.అంతేకాకుండా పాకిస్తాన్ కు చుక్కలు చూపించారని అన్నారు.ఈ ఆపరేషన్ లో సత్తచాయిన సైనికులకు సంఘీబావం తెలుపుతూ వీరమరణం పొందిన సైనికులకు జోహార్లు తెలుపుదామని అన్నారు. తిరాంగా యాత్రలో పార్టీలు,వర్గాలు కులాలు మతాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## రాజకీయ కక్షాపూరితంగానే కేసీఆర్‌కు నోటీసు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి నోటీసులు ఇవ్వడం సరి కాదు ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి కక్షపూరితంగా ఇచ్చిన నోటీస్ అంటూ బిఆర్ఎస్ నాయకులు కావాలి వెంకటేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొంటూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అయినటువంటి ప్రాజెక్టు కాళేశ్వరం అంతేకాదు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కూడా కాళేశ్వరం అన్నారు. కెసిఆర్ కోటి ఎకరాల మాగాణి ఉండాలనే లక్ష్యంతోనే కేవలం మూడు సంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయడం జరిగింది. ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి మంత్రులు రోజు కేసీఆర్‌ని తిట్టనిదే వాళ్లకు నిద్ర పట్టడంలేదన్నారు. కాంగ్రెస్ మంత్రులకు ఏమైనా చిత్తశుద్ధి ఉంటే కెసిఆర్ 80 శాతం పూర్తిచేసిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుని 100 శాతం పూర్తిచేసి చూపించాలన్నారు. తెలంగాణలో మళ్లీ పాత రోజులు తీసుకురావాలని చూస్తే తెలంగాణ ప్రజలు చూస్తూ కూర్చోరన్నారు

## ప్రారంభమైన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ మే 2025 సప్లమెంటరీ పరీక్షలు గురువారం మొదలయ్యాయి. మొత్తం 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కౌసర్జహాన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం ఇంటర్ మొదటి సంవత్సర తెలుగు, హిందీ, సాంస్క్రిట్, అరబిక్ సబ్జెక్టులో ఫెయిల్ అయిన వారికి పరీక్ష నిర్వహించారు. జనరల్ విభాగంలో 1643 విద్యార్థులకు గాను 1541 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 102 విద్యార్థులు పరీక్షకు గైర్ హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 200 విద్యార్థులకు గాను 188 మంది విద్యార్థులు హాజరుకాగా 12 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారు .మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారనిడి ఐ ఈ ఓ తెలిపారు. ఇంటర్మీడియట్ సెకండియర్ లో తెలుగు, హిందీ ,సాంస్క్రిట్, అరబిక్ సబ్జెక్టులో ఫెయిల్ అయిన వారికి పరీక్ష నిర్వహించారు. జనరల్ విభాగంలో 514 మంది విద్యార్థులకు 461 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 53 మంది విద్యార్థులు పరీక్షకు గైర్ హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 39 మంది విద్యార్థులకు 32 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 7 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని డిఐఓ తెలిపారు.

## 50% సబ్సిడీతోనా జీలుగ విత్తనాలు పంపిణీ



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రైతులకు 50 శాతం సబ్సిడీతోనా జీలుగవిత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వేమారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 51 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలియజేశారు. అదేవిధంగా విత్తనాల కోసం రైతులు సంబంధిత ఏఈఓ లను సంప్రదించి తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

## అంజన్న ఆశ్శీస్సులు అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** అంజన్న ఆశ్శీస్సులు అందరిపై ఉండాలి అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలంలోని దాచక్ పల్లి గ్రామంలో కొలువైన శ్రీ అభయ వరదాంజనేయ స్వామి వారి ఆలయం లో హనుమాన్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి శక్తి, భక్తి, నిస్వార్థ సేవకు ప్రతీక అని అన్నారు. ఈ హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేకి అర్చకులు వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్ , హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, వేముల కృష్ణయ్య, దాచక్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు, వి. చంద్రయ్య, నర్సింహ రెడ్డి, సీపీఐ శంకర్, రాజేందర్ రెడ్డి, బాలకిష్ట రెడ్డి, గోపాల్ , లక్ష్మణ్, బొక్కి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవం రథోత్సవం బొడ్రాయి బోనాలు







**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాధిర్యాల్ గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి జాతర ఉత్సవాలు గత మూడు రోజుల నుండి కొనసాగుతుంది. గురువారం నాడు తెల్లవారుజామున 4.10 స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా వందలాది మంది భక్తులు జై హనుమాన్ అనే నినాదాలతో గాదిర్యాల్ ఉదయం7 గంటల వరకు కొనసాగింది. అనంతరం స్వామివారికి 108 కళాశాలలో నీళ్లు తెచ్చి అభిషేకం చేశారు. అనంతరం పూర్ణహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ బొడ్రాయి బోనాలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమ దాత సందోళ్ల వెంకటయ్య టీచర్. నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం నాడు రథోత్సవానికి పాల్గొన్న ప్రత్యేక పూజలు గ్రామంలో ఆంజనేయ స్వామి మహిమగల దేవుడు అన్నారు. ఇక్కడికి అనేక ప్రాంతాల నుండి ఎంతోమంది రావడం భక్తుల నమ్మకం అనవైతిగా అవుతుంది అని అన్నారు. దేవాలయ అభివృద్ధి చేస్తున్న కృషి ఎంతో అభినందనీయం అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆలయం తరఫున ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.బునిటి మారుతి కిరణ్. మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే యం నారాయణ. మాజీ సర్పంచ్ వెంకటరామ్ రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ. మాజీ ఎంపిటిసి కోట్ల రాములమ్మ. ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి. మాజీ విద్య కమిటీ చైర్మన్ బాలరాజ్. మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు ఎస్ కేశవులు. ఆలయ కమిటీ చైర్మన్ అంజన చారి. సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జి. చంద్రయ్య. ఉపాధ్యక్ ఆంజనేయులు. హనుమంతు. శ్రీను. గోపాల్. వెంకటయ్య. సందోళ్ల చిన్నా హనుమయ్య. పుట్టి శంకరయ్య. చౌదరి నారాయణ. ఆంజనేయులు. రాజు. సాయి. గ్రామ పెద్దలు యువజన సంఘాలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు చెల్లిస్తేనే పనిచేస్తాం : సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య




**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు గత ఆరు నెలలు వేతనాలు ఇవ్వకుండా పని చేయించుకుంటున్నారని వేతనాలు చెల్లిస్తేనే పనిని కొనసాగిస్తామని కలెక్టర్ కార్యాలయ కాంట్రాక్టు కార్మికులు పని నిలిపివేసి నిరవధిక సమ్మెకు పూనుకోవడం జరిగిందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన నిరవధిక సమ్మెను ప్రారంభిస్తూ చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ రోజువారి కూలీగా జీవిస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించమంటే అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఆయన అన్నారు. పనిచేస్తేనే కడుపు నిండే కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకపోతే ఏ విధంగా జీవిస్తారని ఆయన అధికారులను ప్రశ్నించారు. ప్రతిరోజు వేల మంది కలెక్టర్ కార్యాలయానికి వచ్చే కార్యాలయాన్ని సిద్ధంగా ఉంచి అధికారులకు పరిశుభ్రంగా ఉంచి వారు పని నిర్వహించచుకోడానికి అనుకూలంగా ఉంచే కార్మికులకు వేతనాలు ఇవ్వమంటే డబ్బులు లేవని చెప్పడం సరైన నిర్ణయం కాదని అని అన్నారు . ఇప్పటికైనా అధికారులు వెంటనే జోక్యం చేసుకొని పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శివ ,కార్మికుల రిజ్వాన్ నాగమణి, ఎల్లమ్మ, శ్రీదేవి ,అలివేల, రేణుక ,నాగయ్య ,వెంకటేష్ ,ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల కలెక్టరేట్ ధర్నా విజయవంతం చేయండి : బలరాం సిఐటియు జిల్లా కార్యదర్శి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల రెండు నెలలు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని రోజు కూలి 600 రూపాయలు పెంచి సంవత్సరంలో 200 పని దినాలు కల్పించాలని కోరుతూ ఈనెల 26న నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా ఉంటుందని సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం రోజు నారాయణపేట మండలపరిధిలోని సింగారం, శేర్నపల్లి గ్రామాల శివార్లలో పనిచేస్తున్న ఉపాధిపని ప్రదేశాలను సందర్శించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. పలు సమస్యలు కూలీలు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఉపాధి కూలీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అదేవిధంగా ఉపాధి కూలీలకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వేసవికాలంలో 50 శాతం అదనపు కూలి కలిపి ఇవ్వాలని తదితర డిమాండ్లతో జరుగుతున్న కలెక్టరేట్ ధర్నాను ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నరహరి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ కూలీలు పాల్గొన్నారు


## పియు బోధనేతర ఉద్యోగులకు ఈఎస్ఐ అమలు



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బోధనేతర ఉద్యోగులఅందరికీ ఈఎస్ఐ అమలు చేస్తున్నట్లు ఆర్డర్ కాపీని అందజేసిన ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ సార్ రిజిస్ట్రార్ ఆచార్య రమేష్ బాబు లకు పాలమూరు విశ్వవిద్యాలయం బోధనేతర ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం శాలువా బొకేతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా ఈఎస్ఐ కావాలని బోధనేతర ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎన్నో వినతి పత్రాలు ఎన్నో ఉద్యమాలు చేసిన ఈరోజు పాలమూరు విశ్వవిద్యాలయానికి నూతనంగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ పెద్ద మనసుతో బోధనేతర ఉద్యోగులందరికీ ఈఎస్ఐ అమలు చేసినందుకు వారికి మా సంఘం తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో హెల్త్ కార్డు తీసుకోవాలన్న ఇన్సూరెన్స్ కంపెనీకి అయినా ప్రీమియం కట్టలేని పరిస్థితుల్లో మాకు అందరికీ ఈ హెల్త్ కార్డు ఇవ్వడం ద్వారా రాష్ట్రంలోని కార్పొరేట్ హాస్పిటల్ లో దాదాపు 17 హాస్పిటల్ లో కూడా ట్రీట్మెంట్ చేసుకునే అవకాశం ఉంటుందని బోధనేతర ఉద్యోగ సంఘం అధ్యక్షులు రామ్మోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ మరియు రిజిస్టర్ సార్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బోధనీతర ఉద్యోగులకు అందరికీ ఈపీఎఫ్ తో పాటు ఈఎస్ఐ అమలుపరిచినందుకు విశ్వవిద్యాలయం లోని ఉద్యోగాలు అందరు కూడా చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. వేతనాల పెంపు పై ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ సంప్రదించగా త్వరలోనే మీకు శుభవార్త చెప్తానని చెప్పడం జరిగింది .త్వరలో వేతనాలు పెంపుదల చేస్తానని చెప్పడం వలన హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జీ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి శ్రేయస్సు కోరే మీకందరికీ ఈఎస్ఐ అమలు చేస్తామన్నారు. రిజిస్ట్రార్ రమేష్ బాబు మాట్లాడుతూ ,మీ ఆరోగ్యమే మాకు చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జే ఆర్ రామ్మోహన్ జి ఉపాధ్యక్షులు పర్వతాలు రాగిణి కోశాధికారి రాజేందర్ కార్యవర్గ సభ్యులు సురేష్ మాస్టర్ శ్రీనివాసులు వెంకటేష్ శ్రీనివాస్ రామకృష్ణ యూసుఫ్ సత్యం గౌడ్ రఘునందన్ రాము శృతి తారకేశ్వరి శంకర్ రవి కిరణ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భర్తగా విద్యుత్ తీగలు

### - ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో గల చంద్రారెడ్డి బిల్డింగ్ ముందు పూర్ణశ్రీ ఎలక్ట్రానిక్ షాప్ పై ఉన్న విద్యుత్ వైర్లు తెగడానికి సిద్ధంగా ఉన్నాయి. గాలి వాన వీస్తే వైర్లు తెగి ఏ ప్రమాదం ఎప్పుడు ముంచుకొ స్తుందోనని బాటసారిలో ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేయాలని ప్రధాన రహదారి పక్కల ఉన్న షాప్ యజమానులు బాటసారులు కోరుతున్నారు.

## జూన్ 1న(ఎల్హెచ్పిఎస్) జాతీయస్థాయి కార్యకర్తల సమావేశం

### - ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్హెచ్పిఎస్ రెండు తెలుగు రాష్ట్రాల సమావేశాన్ని హైదరాబాద్‌లో జూన్1వ, తేదీ మధ్యాహ్నం 12బీ30 గంటలకు నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ తేజవత్ బెల్లయ్య నాయక్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కైలాస్ నాయక్,జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్య కోట్య నాయక్ లు హాజరై,లంబాడీల భవిష్యత్తు కార్యాచరణ లంబాడి హక్కుల పోరాట సమితి 29వ,ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జులై1వ,తేదీన, తండాలో నంగారా బేరి జెండా ఆవిష్కరణ,రెండు రోజులు శిక్షణా తరగతులు నిర్వహించడం,లంబాడి భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చడం కోసం ఢిల్లీలో జాతీయ సదస్సు నిర్వహణపై తరగతులు తదితర అంశాల పైన చర్చ ఉంటుందని,ప్రతి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూర్ విస్లావత్ చందర్ నాయక్ కోరారు.

## జడ్చర్ల మినీ స్టేడియంను పరిదించిన డివైఎస్ఓ



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మినీ స్టేడియం నీ జిల్లా క్రీడల అధికారి శ్రీనివాసులు పరిశిం చారు. స్థానిక కౌన్సిలర్ సతీష్ గ్రౌండ్ కి వచ్చే క్రీడాకారులకు, వాకర్స్ తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గ్రౌండ్ లో వాష్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. స్పందించిన జిల్లా అధికారి శ్రీనివాసులు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా మిషన్ భగీరథ వాటర్ కనెక్షన్ పైప్ లైన్ వేసి టాప్స్ ఫిట్ చేయిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా బాత్రూములు ఏర్పాటు చేయాలని కమిషనర్ కి లెటర్ పంపడం జరిగిందన్నారు. వాలీబాల్ క్రీడా కారులు ప్రాక్టీస్ చేయడానికి సామాగ్రిని రెండు మూడు రోజుల్లో పంపించే ఏర్పాటు చేయిస్తానని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకుడు జగన్ పాల్గొన్నారు.

## బుద్ధారంలో హనుమాన్ జయంతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్దారం గ్రామంలో హనుమాన్ జయంతిని గురువారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా భక్తులు శోభాయాత్ర చేపట్టారు ఆరాధన సేవకు నిలువెత్తు సాక్ష్యం హనుమంతుడని భక్తులు కొనియాడారు హనుమంతుడు ధైర్యం వీరత్వం మానవత్వం బలం జ్ఞానం భక్తి వంటి లక్షణాలు నేటి యువతరానికి ఆదర్శనీయమని భక్తులు కొనియాడారు.

## నేడు పేటలో భారీగా ‘ తిరంగా యాత్ర ‘

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా గణనీయమైన ప్రచార ప్రయత్నంలో భాగంగా, భారతదేశ సాయుధ దళాల ధైర్యం కోసం, త్యాగాలను గౌరవించటానికి, ముఖ్యంగా ఇటీవల ముగిసి విజయవంతమైన ‘ఆపరేషన్ సిందూర్’ దృష్ట్యా, తిరంగ యాత్ర’ను ప్రారంబించారు. అదే విధంగా ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో కులమతాలకు అతీతంగా నేడు జిల్లా కేంద్రంలో సెంటర్ చౌక్ నుండి మొదలుకొని సత్యనారాయణ కమాన్ వరకు తిరంగా ర్యాలీ సాయంత్రం 5 గంటలకు ఈ యాత్రను నిర్వహిస్తున్నారు . తిరంగా యాత్ర నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది.

# ఆర్‌టీసి బస్సుల్లో క్యూఆర్ కోడ్



### - క్యాష్‌తో పాటు క్యాష్‌లెస్ టికెట్ - కొత్త వ్యవస్థతో ‘ చిల్లర ‘ గోవడవలకు స్వస్తి
### - ప్రయాణీకుల నుండి సానుకూల స్పందనలు



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిజిటల్‌గా మారుతున్నాయి. ఆర్‌టీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న బస్సుల్లో నగదు రహిత లావాదేవీల ద్వారా టికెట్లు జారీ చేసే విధంగా ఆర్టీసీ యాజమాన్యం ప్రయత్నాలు కొనసాగిస్తున్నది. దీనిపై ఇప్పటికే ఆర్టీసీ ఐటీ శాఖ ఆధ్వర్యంలో ఈ అంశంపై కసరత్తు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. దీనిపై గత ఏడాదిలోనే నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలని భావించారు. కాని కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొంత ఆలస్యమైనట్లు అధికారులు చెప్పారు. బస్సుల్లో నగదు రహిత లావాదేవీల ద్వారా టికెట్ జారీ విధానాన్ని అమలు చేసే అంశాన్ని సీరియస్‌గానే తీసుకున్నట్లు చెబుతున్నారు. ప్రయోగాత్మకంగా జిల్లాలో తిరిగే సూపర్‌లగ్జరీ బస్సుల్లో నగదుతో పాటు ఫోన్‌పే క్యూఆర్ కోడ్ ద్వారా టికెట్ జారీ ప్రక్రియ రెండు విధాలుగా కొనసాగుతున్నాయి. ఇదే విధానం పల్లె వెలుగు బస్సుల్లో అమలు చేయాలన్న ఆలోచనతోనే ఆర్‌టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనికి కొనసాగింపుగా పలు ప్రాంతాల్లో హైదరాబాద్ నుండి నారాయణపేటకు తిరుగుతున్న బస్సుల్లో అమలు చేస్తున్నారు. టిక్కెట్ల కొనుగోలును ఇబ్బంది లేకుండా చేయడానికి, ప్రభుత్వ బస్సులలో క్యూఆర్ కోడ్ సేవలను ప్రవేశపెట్టింది, దీని ద్వారా ప్రయాణీకులు టిక్కెట్ల కోసం ఆన్‌లైన్ చెల్లింపులు చేయడం సాధ్యపడుతుందనే చెప్పవచ్చు ప్రస్తుతం లగ్జరీ, ఎక్స్ప్రెస్ బస్ సర్వీస్ ఈ వ్యవస్థను అమలు చేస్తున్నారు. అతి ముఖ్యంగా పల్లెవెలుగు బస్సుల్లలో టికెట్ కోసం చిల్లర దొరకాక ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతుంటారు. చాలా మంది ప్రయాణీకులు టికెట్ ఛార్జికి సరైన చిల్లర తీసుకెళ్లరు మరియు ఇది కండక్టర్లకు ఇబ్బందిని కలిగిస్తుందనే చెప్పుకోవచ్చు. ఆర్ టి సి బస్సులో క్యూఆర్ కోడ్ కొత్త వ్యవస్థను ఆర్టీసీ సంస్థ అమలు చేయడం బస్సులలో డిజిటల్ చెల్లింపును పర్యవేక్షించడానికి ఆర్టిసి సంస్థ ఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కలిగి ఉంది, ఒక ప్రయాణీకుడు బస్సు లోపల క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా టికెట్ రేటును చెల్లించినప్పుడు, కండక్టర్ మరియు మేనేజర్ ఇద్దరికీ తెలియజేయబడుతుంది. ఆ తర్వాత కండక్టర్లు ప్రయాణీకులకు పేపర్ టిక్కెట్లను జారీ చేస్తారు. ఇది జిల్లాలో కొత్త చొరవ కాబట్టి, ప్రయాణీకుల నుండి మాకు చాలా సానుకూల స్పందనలు వస్తున్నాయి అంటున్నఆర్ టీసి శాఖ. ఈ పద్ధతి కొన్ని రోజులుగా నారాయణపేట జిల్లాంతగా కొన్ని బస్సులలో వాడుకలో ఉంది. భవిష్యత్తులో మరిన్ని మంది ప్రయాణికులు దీనిని ఉపయోగించుకునేలా చూడాలని ప్రయాణీకులు ఆశిస్తున్నారు”

**డిపో మేనేజర్ లావణ్య వివరణ:** ఇది వరకు “ప్రయాణికుల నుండి సరైన మార్పు పొందడంలో మేము చాలా సమస్యలను ఎదుర్కొన్నాము. బస్సుల్లో చిల్లార నుండి వచ్చే చిన్న సమస్య తరచుగా చిన్న చిన్న గొడవలకు దారితీస్తుంది. కొత్త వ్యవస్థతో, ఈ సమస్య పరిష్కరించబడుతుంది. క్యూఆర్ కోడ్ వ్యవస్థను ఉపయోగించి టికెట్ తీసుకోవడం ద్వారా ప్రయాణికులకు కొత్త అనుభవిస్తుంది. డిజిటల్ చెల్లింపులను స్వీకరించడంలో రవాణా సంస్థ యొక్క చొరవ ఇప్పుడు ‘డిజిటల్ ఇండియా’ యొక్క పెద్ద దార్శనికతకు దోహదపడుతోంది. ఇతర ప్రైవేట్ రవాణా ఆపరేటర్లు కూడా ఈ పద్ధతిని ప్రజలు కూడా ఆశిస్తు కూడా స్వాగతిస్తున్నట్లు తెలిపారు. “ఈ పరిణామం నగదు లావాదేవీల అవసరాన్ని తొలగించి ప్రయాణీకులకు బస్సు కండక్టర్లకు ఇబ్బంది లేని అనుభవాన్ని అందిస్తుందన్నారు. ప్రయాణీకులకు ఈ స్కానింగ్ విధానం ద్వారా బస్సు ప్రయాణంలో మరింత సౌకర్యవంతమైన అనుభవం లభిస్తుంది అని అన్నారు ప్రతి రోజు నలుగురు కండక్టర్లకు చొప్పున దీనిపై ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇక ముందు కూడా పల్లెవెలుగు బస్సుల్లో కూడా క్యూఆర్ కోడ్ ద్వారా టికెట్ తీసుకొనే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు.

## అర్హత ఉన్న పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కిందిస్థాయి ఉద్యోగులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అర్హత కలిగిన వారికి మాత్రమే ఇల్లు మంజూరుకు సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఉదయం ఇందిరమ్మ ఇళ్ల జాబితా ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు శ్రీరంగాపూర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముందుగా శ్రీరంగాపూర్ మండలంలోని కంభాళాపూర్ గ్రామంలో వడ్ల భారతమ్మ, శైలజ ఇళ్లను పరిశీలించారు. అప్లోడ్ చేసే సమయంలో ప్రస్తుతం ఉంటున్న ఇంటి ఫోటోలు కాకుండా ప్లాట్ వద్ద దిగిన ఫోటోలు ఉండటంతో అనుమానం వచ్చిన కలెక్టర్ ఇల్లవద్దకు వెళ్లి స్వయంగా పరిశీలించారు. ఉన్న ఇల్లు శిథిలావస్తలో ఉండటంతో భారతమ్మ ఇల్లు కూలగొట్టుకోవడం చూసిన కలెక్టర్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. శైలజ సైతం ఇందిరమ్మ ఇంటికి అర్హురాలిగా నిర్ధారించారు. అనంతరం శ్రీరంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ నమూనా ఇంటిని పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. శేరుపల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ పక్కా గృహంలో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు సిఫారసు చేసినట్లు గుర్తించారు. క్షుణ్ణంగా పరిశీలించకుండా అర్హత లేని వారి పేరును ఇందిరమ్మ ఇంటికి సిఫారసు చేసిన పంచాయతీ సెక్రెటరికీ షోకాజ్ నోటీసులు జారి చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ను ఆదేశించారు. కిందిస్తాయి ఉద్యోగి చేసిన సిఫారసు ను పరిశీలించకుండా అప్లోడ్ చేసినందుకు మండల అభివృద్ధి అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు పారదర్శకంగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాక ప్రతిపాదనలు సిఫారసు చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, హౌసింగ్ డి ఇ విటోభా, తహసిల్దార్ మురళి, ఎంపీడీఓ రవినారాయణ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## 25న జరిగే జిపిఎ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్ గంగ్వార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామ పాలన అధికారులు జిపిఓ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిపిఓ పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25న ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే జీపీఓ పరీక్షలో 109 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. నారాయణపేట లోని శ్రీ వేద సరస్వతి జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు అభ్యర్థులు హాల్ టికెట్లపై హెచ్.ఓ. డి అటెస్ట్ చేయించాలన్నారు. అలాగే ఐడి ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరుకావాలని హెల్ప్ లైన్ నెంబర్ 9154283913 ఉంటుందని తెలిపారు. ఇట్టి పరీక్షా కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. ఆర్డీవో పర్యవేక్షిస్తారని తెలిపారు. డీఐఈఓ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నోడల్ అధికారులు అభ్యర్థుల హాజరు, గుర్తింపు చేయాలన్నారు. డి ఎం హెచ్ ఓ పరీక్ష కేంద్రాల వద్ద ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలన్నరు. విద్యుత్ శాఖ వారు విద్యుత్ సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో శానిటైజేషన్ తదితర పనులు చేయాలన్నారు. ఈ సమావేశంలో డి. టి. ఓ. హరిప్రసాద్, ఏఓ జయసుధ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ స్టేషన్‌లో పఠన కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ప్రయాణికుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన “పఠన మందిరాన్ని” (రీడింగ్ సెంటర్)ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు మహబూబ్ నగర్ బస్ స్టేషన్ నుంచి ప్రతి రోజూ దూర ప్రాంతాలకు, వివిధ పనుల నిమిత్తం ప్రయాణం కొనసాగిస్తారని, బస్ కోసం బస్ స్టేషన్ లో నిరీక్షిస్తూ వుండే సమయంలో ఆ సమయంలో వారు పుస్తక పఠనం చేసుకుంటే మంచి కాలక్షేపం తో పాటు వారికి విజ్ఞానం దొరుకుతుంది అని, కేవలం కథల పుస్తకాలు మాత్రమే కాకుండా కొన్ని కాంపిటీటివ్ ఎగ్జామ్ కోసం సంబంధించిన పుస్తకాలు సైతం అందుబాటులో ఉంచడం జరుగుతుంది అని ఆయన చెప్పారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 25 ఆర్టీసీ బస్ స్టేషన్ లలో పఠన మందిరాలను ఏర్పాటు చేయగా నేడు మహబూబ్ నగర్ లోనే మొదటి పఠన మందిరాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, అవేజ్, జిల్లా ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, నాయకులు సుధాకర్ రెడ్డి, హన్మంతు, చిన్న,ఖాజా పాషా , అబ్దుల్ హక్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఉద్యమ పితామహుడు-భాగ్యరెడ్డి వర్మ

## పియు ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియూ మేజర్ న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవన్ యందు భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ శ్రీనివాస్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు ,అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా చంద్రకిరణ్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ కె ప్రవీణ ,అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శాంతి ప్రియ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎస్ విజయలక్ష్మి , ప్రిన్సిపాల్స్ డా కరుణాకర్ రెడ్డి, డా రవికాంత్, ఏఆర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ రవీందర్ అధ్యాపకులు, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** దళిత ఉద్యమ పితామహుడు,సంఘ సంస్కర్త, రాజకీయ నాయకుడు.కుల వ్యవస్థ నిర్మూలనపై, అస్పృశ్యత, జోగిని, దేవదాసి, సామాజిక సమానత్వం కోసం,బాల్య వివాహాలు,మద్యపానంకు వ్యతిరేకంగా, సమాజంలో ఉన్న దురాచారాల నిర్మూలనకై తన జీవితాంతం పోరాటాలు జరిపిన భాగ్యరెడ్డి వర్మ(మాదరి భాగ్యయ్య) జయంతి వేడుకలు గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భద్రూ నాయక్,కార్యాలయ సూపరింటెండెంట్ గోవింద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వనజకుమారి,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదారి భాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

## వనపర్తి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం



**వనపర్తి కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మాదారి భాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధన కోసం పాటు పడాలని ఆర్డీఓ సుబ్రమణ్యం అన్నారు. భాగ్య రెడ్డి వర్మ 138వ జయంతి ఉత్సవాలను గురువారం ఐ.డి. ఒ.సి. ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరపున అధికారికంగా నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆర్డీఓ తో పాటు, ఈ .డి ఎస్సీ కార్పొరేష్ మల్లికార్జున్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, సంఘ నాయకులు భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ.డి ఎస్సీ కార్పొరేష్ మల్లికార్జున్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి యం. డి. అఫ్జల్, సంఘం నాయకులు గంధం నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితుల వైతాళికుడు సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ -జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్తగా ప్రఖ్యాతులైన భాగ్యారెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, ఆర్ఎస్ఐ లు శివశంకర్, మద్దయ్య, డిపిఓ సూపర్డెంట్ శంకర్ లాల్ కార్యాలయా సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

## సంఘసంస్కర్త భాగ్య రెడ్డి వర్మకు ఘన నివాళి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతిని చిన్న చింతకుంట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గురు వారం కార్యాలయంలో భాగ్యరెడ్డి చిత్రపటానికి తహసిల్దార్ కె ఎల్లన్న పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ ఐ లు తిరుపతయ్య, అమీర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లాలో స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి తాగు నీరు, పారిశుధ్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో భూగర్భ జలాలను రక్షించడానికి, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడానికి రూఫ్‌టాప్ రైన్వాటర్ హార్వెస్టింగ్ పద్ధతులను తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో భూగర్భ జలాలు పెంపొందించి, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు బోర్‌వెల్‌ల వినియోగంపై అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.పిహెచ్సీలు, ప్రభుత్వ ఆసుపత్రులు,అంగన్‌వాడీ కేంద్రాల్లో రైన్వాటర్ హార్వెస్టింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి మండలానికి అవసరమైన భూగర్భ జల ప్రాజెక్టులకు సంబంధించిన మంజూరు లిస్టును తయారు చేసి, పురోగతి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రాబోవు వర్షాకాలంలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం లోపిస్తే ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో, తక్షణమే ప్రత్యామ్నాయ వ్యర్థ నిర్మూలన చర్యలు చేపట్టాలన్నారు.హరిత హారం,అవెన్యూ ప్లాంటేషన్ చేయాలన్నారు. కొన్ని గ్రామాల్లో రోడ్లు,మరుగుదొడ్లు లేనందున, అక్కడి వాటర్ ఫెసిలిటీస్ అవసరాలపై ప్రత్యేక లిస్టు తయారు చేసి సమర్పించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి అవసరమైన సదుపాయాల వివరాలను సేకరించి,తగిన సూచనలతో సహా పంపించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిపిఓ నాగేంద్రం,వైద్య అధికారి సిద్ధప్ప,వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న వనపర్తిలో జరిగే జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి..

### - రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన "జనభేరి" బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు .గురువారం ఆత్మకూరు రోడ్డు భవనాల అతిథి గృహంలో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఏసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని,ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు. అదేవిధంగా సమగ్ర కుల గణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి మరియు జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, మండల అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, తిరుపతయ్య, శ్రీనివాస్, రాజు,నాగన్న,శశికుమార్,యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలి



**గద్వాల మేజర్ న్యూస్:** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావును ఒరిస్సాలో అరెస్ట్ చేసి బూటకపు హత్య చేశారని, వెంటనే ఈ బూటకపు ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ,ప్రజా సంఘాల డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తాలో ప్లకార్డులతోరాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుటకపు హత్యలు చేసి చంపిన 28 మందిలో ఆదివాసీ ప్రజలు, మావోయిస్టు పార్టీ సభ్యులు, నాయకులు ఉన్నారనీ అన్నారు. చతిస్గడ్ రాష్ట్రం అబూజ్ మడ్ అడవుల్లో ఇప్పటికే ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసీలను, మావోయిస్టు సానుభూతిపరులను అత్యంత క్రూరంగా హత్య చేశారని తెలిపారు. నిన్న సాయంత్రం మావోయిస్టు జాతీయ కార్యదర్శి కేశవరావును నిరాయుధుడిగా పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ కథలల్లుతున్నారని, ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అడవి సంపదను ఇతర దేశాలకు తరలించడంలో భాగంగా ఆదా అని, అంబానీలకు మూకుమ్మడిగా అడవిని కట్టబెడుతున్నారని, అందులో భాగంగానే ఈ నరమేధం జరుగుతుందని పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్, కొండగావ్, జిల్లాలతో పాటు తెలంగాణలో కర్రిగుట్ట తదితర అడవులను జల్లెడ పట్టి ఆదివాసీలను హహనం చేయడం అత్యంత దుర్మార్గ చర్య అని అన్నారు. వెంటనే ఆపరేషన్ కగారును విరమించుకోవాలని, ఇప్పటికే మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటించినప్పటికీ శాంతి చర్చలు జరుపకుండా కేంద్ర బలగాలతో ఏకపక్షంగా కాల్పులు జరిపి హత్య చేయడం సరైనది కాదని అన్నారు. దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం పాకిస్తాన్ టెర్రరిస్టులతో చర్చలు జరిపి యుద్ధాన్ని విరమించింది కానీ, స్వదేశంలో పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడుతున్న మావోయిస్టులతో చర్చలకు మాత్రం సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. తక్షణమే వారితో శాంతి చర్చలు జరపాలని, ఆదివాసీల హననాన్ని ఆపాలని, ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్కౌంటర్లపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.. సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు జమ్మిచేడు కార్తీక్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య, పౌర హక్కుల సంఘం సుభాన్, టీపీఎఫ్ నాగన్న, రైతాంగ సమితి గోపాల్ , డాక్టర్ ప్రేమ్ కుమార్, కోళ్ల అంజి, రంగస్వామి, సుధాకర్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ. - జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అణగారిన వర్గాల అభ్యున్న తి కోసం పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లోభాగ్యరెడ్డి వర్మ 137 జయంతి ఉత్సవంలో పాల్గొని భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళిత సమాజోద్ధరణ, అంటరాని తనం, మహిళల బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారని, జోగిని వ్యవస్థను తొలగించడానికి పాటుపడ్డా రని అన్నారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్. లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్, ఆర్డీవో రామచందర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి, ఎస్. సి. కార్పొరేషన్ ఈ. డి. అబ్దుల్ ఖలీల్, డి పి ఆర్ ఓ రషీద్, ఏవో జయసుధ,వెంకటేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిషేదిత ప్లాస్టిక్ అమ్మితే కఠినచర్యలు : అదనపు కలక్టర్ శివేంద్ర ప్రతాప్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** నిషేధితత పర్యావరణానికి హానిచేసే ప్లాస్టిక్ అమ్మేవారిపై చర్య తీసుకోవాలని మునిసిపల్ అధికారులతో గురువారం మహబూబ్ నగర్ మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు .మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ పట్టణంలోని చిరు వ్యాపారులు నుండి పెద్ద వ్యాపార సముదాయలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ – ప్లాస్టిక్ స్పూన్స్, ఫోర్క్స్, ప్లేట్స్ ప్లాస్టిక్ ఇయర్ బడ్స్ వాడకుండా తిరిగి ఉపయోగించే స్టీల్, కలప తో, పేపర్ తో తయారు చేసిన వస్తువులను వాడాలని మరియు ప్లాస్టిక్ క్యారీ బాగ్స్ 120 మైక్రోన్స్ కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ బ్యాగ్స్ వాడరాదని తెలిపారు.క్లోత్, జ్యూట్ బ్యాగ్స్ వాడవలేనని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మరియు స్పెషల్ ఆఫీసర్ శివేంద్ర ప్రతాప్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈరోజు నుండి మహబూబ్నగర్, భూత్పూర్, జడ్చెర్ల మునిసిపల్ పరిధిలో ప్రతి రోజు ప్లాస్టిక్ రైడింగ్ జరుగుతుందన్నారు.నిషేధిత ప్లాస్టిక్ కొనటము, అమ్మకము, వాడటము జరుపకుండా పర్యావరణానికి హానికలగకుండా, ప్రజల ఆరోగ్యము కాపాడుటలో వ్యాపారస్తులు, వినియోగదారులు సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ,భూత్పూర్ ,జడ్చర్ల మునిసిపల్ కమిషనర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భాగ్యరెడ్డి వర్మ కు ఘన నివాళి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతిని మహబూబ్ నగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గురు వారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో భాగ్యరెడ్డి చిత్రపటానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక వివక్షపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అన్నారు. వారి జీవితం అందరికీ స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం రాకముందే సమాజంలో నెలకొని ఉన్న వివక్షతలు, అసమానతలు, మూఢనమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ఒకటిన్నరకు యువకుని ప్రాణాలకి ఊపిరి పోసిన యువశక్తి ఫౌండేషన్. మానవత్వంతో స్పందించి ప్లేట్లెట్స్ దానం చేసిన కరుణాకర్ యువశక్తి ఫౌండేషన్ సేవలపై బాధితుల ప్రశంశలు





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న సాటి యువకునికి తెల్ల రక్త కణాలు దానం చేసి ప్రాణం పోశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలం వెంకటాంపల్లి గ్రామానికి చెందిన యువకుడు మల్లేష్ తెల్ల రక్త కణాలు పడిపోవడంతో పాలమూరు జిల్లా ఆరోగ్య హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వగా వెంటనే అతనికి ఓ పాజిటివ్ తెల్ల రక్త కణాలు ఎక్కించాలి లేకపోతే అతని ప్రాణాలకు ప్రమాదం అని డాక్టర్స్ నిర్ధారించడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవ్వడం చూసి గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు ను ఆశ్రయించడం జరిగింది.ఎవరు దిక్కులేని వారికి యువశక్తి ఫౌండేషన్ మనవత్వ హృదయంతో స్పందించి ఫౌండేషన్ సభ్యులు అర్ధరాత్రి 1:30 నిముషాల కు తెల్ల రక్తకణాలు దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, మాజీ సర్పంచ్ సురేందర్, దేవేందర్,రక్తదాత కరుణాకర్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంట్లో నుంచి వివాహిత అదృశ్యం

**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శాంతి నగర్ లో నివాసం ఉంటున్న వివాహిత మహిళ(22) కనిపించకుండా పోయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక సి ఐ కమలాకర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... శాంతి నగర్ కాలానికి చెందిన అన్వేష్ కుమార్ కు గత మూడేళ్ల క్రితం వివాహం అయ్యిందని వారికి ఒకటిన్నర వయసు ఉన్న పాప ఉందన్నారు. రోజు కూలీ చేసుకునే అన్వేష్ ఈ నెల 15వ తేదీ ఉదయం కూలికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇంట్లో తన భార్య కనిపించలేదని అన్నారు. తన తల్లిదండ్రులను అడిగితే తమకు తెలియదని చెప్పడంతో మూడు నాలుగు రోజులు గా బంధువుల ఇండ్లలో, చుట్టు ప్రక్కల గ్రామాల్లో వెతికిన తన భార్య, కూతురు ఆచూకీ దొరక లేదని గురువారం పిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపాడు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అల్వాలపాడు గ్రామ మాజీ ఎంపిటిసి దుబ్బన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత వారి స్వగృహాన్నికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, పాతపాలెం ఆనంద్ గౌడ్,ఆనంద్, సి.కే.రంగన్న, సుదర్శన్, భీసన్న, కర్రెప్ప, పవన్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 26న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క పర్యటన.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గంలో ఈనెల 26న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో. అధికారులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్ఐ శంషుద్దీన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** రోడ్డు నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తీసుకొంటామని ఎస్ఐ శంషుద్దీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ని జడ్చర్ల-కోదాడ జాతీయ రాహదారిపై వాహనాలను తనిఖీ చేసి వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన పత్రాలు ఆర్సీ, లైసెన్స్, ఇన్సూరెన్సు, నెంబర్ ప్లేట్ తదితర పత్రాలను వెంట తెలచ్చుకోవాలని అన్నారు. ద్విచక్ర, ఫోర్ విల్లర్ వాహనదారులు హెల్మెట్, సీటుబెల్టు తప్పనిసరిగా దరించాలని అన్నారు. మద్యంతాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎస్ఐ వెంట ఏఎస్ఐ ఆంజయ్య, కానిస్టేబుళ్లు వేణు, ఏడుకొండల్ రెడ్డి, మహేష్, సరిత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ ప్రారంభమైనవి: కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ముజీబ్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్ గారు తెలిపారు.కళాశాలలో విద్యార్థులకి ఎం.పి.సి ,బి.పి.సి తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం ,సి.ఇ.సి, ఎచ్.ఇ.సి తెలుగు మీడియం తో పాటు ఇటీవలే తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా శాఖ నూతనంగా ఎం.ఇ.సి గ్రూపుకు అనుమతులు ఇవ్వటం జరిగింది.కావున ఈ సువర్ణ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేసారు.

## అలేఖ్యను సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని మిత్రుడు నాగరాజు కూతురు ఈ అలేఖ్య కష్టపడి చదివి ఇరిగేషన్ శాఖలో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా ఉద్యోగం తెచ్చుకున్న సందర్భంగా ఆ మీ ఇంటికి వెళ్లి ఘనంగా సన్మానించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి లో మంచి మార్కులను సాధించిన విద్యార్థులను, మరియు ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్న యువతీ యువకులను అభినందించి మిగతా వారికి స్ఫూర్తి కలిగించడమే మా యొక్క లక్ష్యమని విద్యార్థులు చెడు అలువాట్లకు దూరం చేసుకుని అలేఖ్య లా కష్టపడి ప్రభుత్వ, మరియు ప్రైవేటు ఉద్యోగాలు తెచ్చుకుని వారి వారి తల్లిదండ్రులు కష్టాలను దూరం చేయాలని ఆశిస్తున్నామని అలాగే వనపర్తి జిల్లాకు యువతి,యువకులు మంచి పేరు తీసుకురావాలని పైకి వేదిక ఎప్పుడు కోరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు కుటుంబ సభ్యులు, ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, విజేత రాములు, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, కురుమూర్తి, యమదుగ్గి, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి చేసుకోవాలి : ఏఈవో అనూష



**చారకొండ: మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రతి రైతు పార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని ఏఈవో అనూష అన్నారు. గురువారం మండలంలోని తిమ్మాయిపల్లిలో మోబైల్ ద్వారా ఆన్లైన్లో రైతుల వివరాలను నమోదు చేశారు. ఈసందర్భంగా ఏఈవో అనూష మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న విశిష్ట సంఖ్యను పొందడానికి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ లింక్ చేయబడిన మైబెల్ నంబర్ ను తీసుకోనివచ్చి రిజిస్ట్రీ చేసుకోవాలని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నాలుగురు మృతి



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడిజిల్లా డీసీసీబీ డైరెక్టర్ ఎంఏ సుభాన్. గద్వాల జిల్లా కేంద్రంలోని బీసీ కాలనిలో నివాసం ఉంటున్నారు నిన్న కర్ణాటక రాష్ట్రంలో స్కార్పియో కారు ప్రమాదం జరిగి ఒకే కుటుంబానికి చెందిన తెలుగు భాస్కర్ భార్య పవిత్ర, కుమార్తె జ్యోత్స్న, కుమారుడు అభిరామ్ మృతి చెందారు ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే అదేశాలు మేరకు ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహాల కు పూలమాల వేసి,నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ మాజీ కౌన్సిలర్స్ మురళి శ్రీను, సాయి శ్యామ్ రెడ్డి, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు గోవిందు, నవీన్ రెడ్డి ధర్మ నాయుడు సంగాల నర్సింహులు దౌలన్న, వీరేష్, చంటి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత, పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్:** కర్ణాటక రాష్ట్రం విజయపుర జిల్లా మనగులి సమీపంలో కారు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఈ ఘటనలో కారులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన టి. భాస్కర్, ఆయన భార్య పవిత్ర, అభిరామ్, జ్యోత్స్నతో పాటు కారు డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందగా భాస్కర్ పదేళ్ల కొడుకు ప్రవీణ్ తీవ్రగాయాలతో బయటపడ్డా విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత..పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. గద్వాల పట్టణంలోని బీసీ కాలనీలో వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజిపేట్ శంకర్, మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు,కోటేష్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, టిఎన్ఆర్ జగదీష్,పాతపాలెం ఆనంద్ గౌడ్, దడవాయి నర్సింహులు,బిల్డర్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రం విజయపుర జిల్లా మనగులి సమీపంలో కారు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఈ ఘటనలో కారులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన టి. భాస్కర్, ఆయన భార్య పవిత్ర, అభిరామ్, జ్యోత్స్నతో పాటు కారు డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందగా భాస్కర్ పదేళ్ల కొడుకు ప్రవీణ్ తీవ్రగాయాలతో బయటపడ్డా విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి గద్వాల పట్టణంలోని బీసీ కాలనీలో వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి ఆర్థిక సహాయంగా ఇరవై వేల రూపాయలు అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వరి ధాన్యం కొనాలని రోడ్డెక్కిన రైతన్నలు

### - 167వ జాతీయ రహదారి పై రాస్తారోకో



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** నెల రోజులుగా రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనడం లేదని ఆగ్రహించిన అన్నదాతలు జాతీయ రహదారి 167 పై రాస్తారోకో చేపట్టిన సంఘటన గురువారం జడ్చర్ల పట్టణంలో చోటు చేసుకుంది. గత ఇరవై రోజులుగా రైతులు జడ్చర్ల పత్తి మార్కెట్ లో వరి ధాన్యం తీసుకొచ్చిన కనీసం తమను పట్టించు కొనే నాథుడే లేదని ఆరోపించారు. బుధవారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి వచ్చిన పరిస్థితి లో మార్పు రాలేదని రాత్రి వచ్చిన అకాల వర్షానికి తమ ధాన్యం పూర్తిగా తడిసి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ధర్నా విషయం తెలుసుకున్న సివిల్ సప్లై డి ఎం రవి నాయక్ మార్కెట్ దగ్గరకు చేరుకొని దన్యం కొనుగోలు చేపడతామని హామీ ఇవ్వడం తో పాటు దాదాపు 6వెయ్యి ల బస్తాల కొనుగోలుకు టోకెన్లు ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఇంకా జడ్చర్ల మార్కెట్ లో దాదాపు 2వేయి లకు పైగా ధాన్యం బస్తాలు ఉన్నట్లు రైతులు తెలిపారు.

## స్మశాన వాటికను కబ్జా ప్రయత్నం చేస్తున్న భూకబ్జాదారులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రం రేవల్లి కి సమీపంలో ఉన్న వడ్డేగేరికి చెందిన స్మశాన వాటికను భూ కబ్జాదారులు ధ్వంసం చేసి, చదును చేశారు. ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 47లో ఉన్న స్మశాన వాటిక సుమారు 150ఏళ్లుగా గ్రామంలో చనిపోయిన వారిని ఇక్కడ నే కననం, పూడ్చి పెట్టేవారని గ్రామస్తులు తెలిపారు. ఈ సర్వే నెంబర్ పక్కన సమీపంలో ఉన్న కొందరు భూ కబ్జాదారులు ఆక్రమించుకునేందుకు జెసిబిలతో సమాధులను ధ్వంసం చేసి, చదును చేయడంతో గతంలో కననం చేసిన వారి అస్తికలు బయటపడ్డాయని గ్రామస్తులు మండిపడ్డారు. అక్రమనకు గురైన స్మశాన వాటికపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో సుమారు 300 మంది ఉన్నారు. పూర్వ కాలం నుండి వస్తున్న స్మశాన వాటికను కబ్జా చేయాలనీ భూ భాకాసురులు చేస్తున్నారని, వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గురువారం మండల తహసిల్దార్ కు , పోలీస్ స్టేషన్ లో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

## బీచుపల్లి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆంజనేయస్వామి ఆశీస్సులతో వనపర్తి నియోజకవర్గ ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆంజనేయస్వామిని వేడుకున్నారు. హనుమాన్‌జయంతి వేడుకను పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారదా రెడ్డి దంపతులు గురువారం బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు దంపతులిద్దరికీ వేద ఆశీర్వాదం ఇచ్చారు బీచుపల్లి ఆంజనేయ స్వామి ఎంతో మహిమాన్వితుడని కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారిని సేవించుకుంటారని వేద పండితులు వివరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు సురేందర్ గౌడ్ రంజిత్ కుమార్, యాపర్ల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనికునికి మద్దతుగా తిరంగా యాత్ర



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్ :** ఉగ్రవాద అంతమే లక్ష్యంగా భారత సైనికులు వీరోచితంగా పోరాటం చేశారని బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ తెలిపారు గురువారం మండల కేంద్రంలో బాలగంగాధర్ తిలక్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత ఆర్మీకి మద్దతుగా తిరంగా యాత్ర ర్యాలీని చిన్న చింతకుంట మండల కేంద్రంలో నిర్వహించారు రాజకీయ మతాలకతీతంగా యువత, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఎస్సీ కాలనీ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు కొనసాగింది ఈ సందర్భంగా బస్టాండ్ కూడలిలో వివిధ మతల పెద్దలు భారత సైనికులకు మద్దతుగా ప్రసంగించారు అనంతరం శాంతి కుమార్ మాట్లాడుతూ ఇటీవల ప్రహల్గా ఉగ్రవాదులు పర్యాటకులపై విచ్చలవిడిగా కాల్పులు జరిపి 23 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను అంత మందించేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత సైనికులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి అమాయక పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను తుదముట్టించేందుకు పాకిస్తాన్లోని ఉగ్ర స్థావరాలపై భారత ఆర్మీ విరుచుకుపడి ఉగ్రవాదులను అంతమొందించిందని ఆయన తెలిపారు భారత్ లో అన్ని మతాలవారు సంతోషంగా కలిసిమెలిసి జీవిస్తే న్యాయాధి దేశమైనా పాకిస్తాన్ దేశంలో అశాంతిని రగిలించేందుకు ఇలాంటి కుట్రలు చేస్తుందని దీనిని మన భారత సైనికులు ఇలాంటి కుట్రలు చేసే ఉగ్రవాదులను కాల్చి చంపిందని ఆయన తెలిపారు మన భారత సైనికుల ధైర్య సౌర్యానికి భారత పౌరులు అందరూ మద్దతుగా నిలిచినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ప్రస్తుతం భారత ఆర్మీ జరిపింది దాడి మాత్రమేనని యుద్ధం కాదని మరోసారి దేశంలో ఉగ్రవాదులు అలజడలు సృష్టిస్తే దీటైన సమాధానం ఇస్తారని ఆయన తెలిపారు.దృఢ సంకల్పంతో నిర్ణయాలు తీసుకుని దేశ ప్రధాని నరేంద్ర మోడీకి భారత ప్రజలు మద్దతు ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా మతాల పెద్దలు, వివిధ రాజకీయ పార్టీ నేతలు, యువకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలి : డీఆర్డీఓ మొగులప్ప



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని, సమయపాలన పాటించాలని డిఆర్డిఓ మొగులప్ప మక్తల్ ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం ఉపాధిహామీ, ఐకెపీ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐకెపీ కార్యాలయంలో విద్యార్థుల యూనిఫామ్లను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. అనంతరం ఉపాధిహామీ కార్యాలయాన్ని సందర్శించి హాజరు రిజిష్టర్ ను పరిశీలించారు. అనంతరం ఏపీఓ, ఈసీ, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, కూలీలకు ఎప్పటికప్పుడు పేమెంట్లు చేయాలని అలసత్వం వహించిన సహించేది లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం మక్తల్ మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా మట్టి తవ్వే పనులు సులభంగా ఉంటాయని, గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచాలని, కూలీలకు గరిష్ట వేతనం 307 రూపాయలు వచ్చేలా కొలతలు ఇచ్చి వారితో పనులు చేయించాలని సూచించారు. అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి కూలీలు 307 రూపాయలు వేతనం వచ్చేలా పనులు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ సత్య ప్రకాష్, ఈసీ శ్రీనివాసులు, టీఏ లు యుగంధర్, చంద్రిక, లలిత, సీఓలు ఆసియా బేగం శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి జీవిత బీమా అవసరం...

### - తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటసుబ్బయ్య...

### - ముమ్మళ్ళ పల్లి లో బాధిత కుటుంబానికి రెండు లక్షల చెక్కు అందజేత...






**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి కుటుంబం లోని ప్రతి వ్యక్తికి తప్పనిసరిగా జీవిత బీమా అవసరమని కొత్తకోట తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటసుబ్బయ్య తెలిపారు.. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం ముమ్మలపల్లి గ్రామానికి చెందిన నాయిని అలివేలు ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన మృతి చెందింది.. కొత్తకోట బ్రాంచ్ లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో అలివేలమ్మ బీమా పాలసీ చేయడంతో ఈనెల 9వ తేదీన బీమా పాలసీ నుండి 2 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. గురువారం ముమ్మళ్ళపల్లి గ్రామంలో బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో భీమా చేయడం వల్ల ఉపయోగాల పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.. బీమా డబ్బులను ఖాతాదారురాలైన నామినీ అయిన నాయిని నరేష్ ఖాతాలో జమ చేసినట్లు మేనేజర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనాద్. సిబ్బంది కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన : అభినందించిన కాలనివసూలు





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని 3వ వార్డు సరస్వతి నగర్ కాలనీలో పుట్టెడు సమస్యలు అంటూ గురువారం నాడు సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. వారం రోజులుగా రాని చెత్త సేకరణ ఆటో గురువారం రోజు వచ్చి చెత్త సేకరణ చేయడం జరిగింది. ఎన్నో రోజులుగా వెలగని వీధి దీపాలు గురువారం సాయంత్రం కాలనీ మొత్తం లైట్‌లు వెలగడంతో సూర్య పత్రికకు మున్సిపల్ అధికారులకు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినం దనలు తెలియజేశారు. ఇట్టి సమస్యలను తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా పరిష్కారం జరిగేలా చూడాలని రోడ్ల సమస్యలపై కూడా అధికారులు పాలకులు స్పందించాలని అన్నారు. రాబోయే కాలంలో కూడా కాలనీలో అన్ని సమస్యలపై అధికారులు నిరంతరం కాలనీవాసుల ప్రజా అభిప్రాయా సేకరణ చేసి పరిస్థితులపై ఉన్నత అధికారుల పర్యటన సమీక్షించేయాలన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి

వనపర్తి జిల్లా :
పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
ఏదుల, కొత్తకోట రూరల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
9948271112